
# అమ్మాయి కాపురం

కథ



"అన్నయ్యా... నేనింక ఒక్కక్షణం కూడా ఈ ఇంట్లో ఉండలేను. లోకులు కాకుల్లా పొడుస్తున్నా అవేవీ పట్టించుకోకుండా పుట్టింటి మీద బెలుగులాగ పడివుండలేను"

కలియుగం హుమాయున్ సంఘీర్

గాద్గధిక స్వరంతో వస్తున్నాయి మోక్ష మాటలు.

మోక్ష ఇంతవరకు అనిల్ అన్నయ్యతో ఇంత ధైర్యంగా ముఖా ముఖీగా మాట్లాడలేదు. కానీ.. ఇవ్వాళ ఉప్పొంగుతున్న గోదారల్లే ఉక్రోషిస్తోంది. ఆడపిల్ల పెళ్లి కాకముందు అయినా -పెళ్లి అయిన తర్వాత అయినా పుట్టింటివాళ్లకి భారమే. ఈ లోకం కూడా ఆడపిల్లల పట్ల అనాదిగా ఏహ్యతగానే వ్యవహరిస్తోంది. పెళ్లి అవకపోతే ఇంకా అవట్లేదని- పెళ్లి అయి పుట్టింటికొచ్చి ఓ నెల రోజులుంటే ఆ భారమంతా లోకమే మోసినట్లు వాగుతుంది!!

"నీకు మతి చలించినట్లుంది. అన్నీ తెలిసికూడా పోయి పోయి దెయ్యం నోట్లో తల దూర్చుతానంటావేంటి? మేము నీ శ్రేయస్సు కోరి చెబుతున్నాం మా మాట విని ఆ రాక్షసుడికి డైవర్స్ ఇచ్చెయ్." విసురుగా అంటున్నాడు అనిల్. ప్రక్కన అమ్మ సునంద వెక్కుతూ నిల్చునుంది. మోక్ష కూతురు స్నిగ్ధ పరుపులో పడుకొని వుంది. డైవర్స్ అన్నమాట మోక్ష చెవుల్లో ఆసిడ్ పోసినంతగా కైంకిర్య మనిపించింది? తడవునే రెండు చెవులు గట్టిగా మూసుకుంది. చల్లని చెమట్లు పట్టేసాయి. తన మాటకి, అభిప్రాయానికి, నిర్ణయానికి ఇంట్లో విలువ-లేకుండా పోయింది. మరుత్తరం ఇవ్వకుండా అలాగే స్తంభించుకుపోయి గతంలోకి దొర్లింది.

* * * *

శ్రీరాములు దంపతులకి అనిల్, మోక్ష మ్రొక్కగా-మ్రొక్కగా కలిగిన సంతానం. ఇద్దర్ని ఎంతో అల్లారు ముద్దుగా పెంచారు. ఆ పుణ్య దంపతులు. శ్రీరాములు హైస్కూలు హెడ్‌మాస్టర్ అవడంతో తన పిల్లలిద్దరికీ ఉన్నత చదువులు చదివించాలనుకున్నాడు. మోక్షకి కూడా ఫ్యూచర్‌లో డాక్టర్ అవ్వాలనే ఆంబిషన్ వుండేది. ఇంటర్మీడియట్ అయిన తడవునే ఎవరెవరో వ్రేలువిడిచిన చుట్టాలు వస్తూ సంబంధం కోసం శ్రీరాములు దంపతుల మీద తీవ్ర ఒత్తిడి తెచ్చారు. అప్పటికీ వాళ్లలో తమ కూతురు ఎదిగిందనే యోచనే లేదు 'లోకమే ప్రతీ విషయాన్ని కెలికి గుర్తు చేస్తుందని' ఊరికే అనలేదు మరి! చాలా సంబంధాలొచ్చాయి: కానీ.. చివరికి మంచి యోగ్యుడని ప్రభాత్‌తో సంబంధం ఖాయం చేసారు. "మోక్షని పెళ్లి అయింతర్వాత చదివిస్తామని" వియ్యాలవారు మాటివ్వడంతో మోక్షకూడా ఈ పెళ్లికి ఒప్పుకుంది. పెళ్లి అయ్యాకే ఏడాదిన్నరలోనే స్నిగ్ధ పుట్టింది. ప్రభాత్ ఓ ప్రైవేట్ టీవీ ఛానల్లో జర్నలిస్టుగా జాబ్ చేస్తున్నాడు. సజావుగా. సరదాగా సాగిపోతున్నవారి పచ్చని సంసారం మీదకు ఏ దుష్టకన్ను కేంద్రీకృతమైందో తెలీదు!?

భార్యా-భర్తలన్నాక చిన్న-చిన్న గిల్లికజ్జాలు సహజం. ఆడపడుచులు పెట్టిన చిన్న చిచ్చు పెద్ద అగ్ని గోళమే అయింది? కోపంలో-ప్రభాత్ మోక్ష మీద చెయి చేసుకున్నాడు మోక్ష ఆవేశంతో అలిగి పుట్టింటికెళ్ళిపోయింది.

భర్త చేతిలో మొదటిసారి దెబ్బలుతిన్న మోక్షకి ఆ అవమానం జీర్ణం కాలేక ఆవేశంగా పుట్టింటికెళ్ళిపోయింది. "అలక తీరాక వద్దామనుకున్నా" మోక్ష నిర్ణయం తప్పుడైంది. "కూతురు మీద అల్లుడు చేయి చేసుకున్నాడనే" రాములు. అనిల్ కూడా బావ ముఖం లెక్క చేయకుండా ఎడా-పెడా తిట్టేసాడు. అది సహించని ప్రభాత్ కూడా కోపంలో మామని, బావమరిదిని వల్గర్ లాంగ్వేజ్‌లో తిట్టేశాడు. ఆ మాటలకి అందరూ హర్ట్ అయిపోయారు. ప్రభాత్ వెంటనే సారీ కూడా చెప్పినా



వినిపించుకోకుండా అక్కడి నుండి బడబాగ్నితో వచ్చేసారు. "గొడవ ఎలా జరిగిందో" అని ముందుగా శోధించి ఇద్దరి మధ్యా సయోధ్య కుదిర్చాలి మధ్య వర్తులు. కానీ.. ఇక్కడ ఆ ఊసే లేకుండా పోయింది. ప్రభాత్ అక్కా-చెల్లెళ్ళు కూడా అక్కడ కల్పించుకొని వాదోపవాదాలకి దిగి అక్కడ పెద్ద రచ్చేచేసారు. అంతటితో ఊరుకోకుండా శ్రీరాములు పోలీసుకంప్లైంట్ ఇచ్చాడు. ఓ రాజకీయ నాయకుడి సపోర్ట్‌తో ప్రభాత్ ఉద్యోగాన్ని తీయించేసాడు. మోక్ష ప్రమేయం లేకుండానే మహిళా మండలిలో, మానవహక్కుల కమీషనర్‌లకి కంప్లైంట్ చేసారు. ఓసారి అనిల్ తన రౌడీగ్యాంగుతో వెళ్ళి ప్రభాత్‌కి తీవ్రంగా వార్నింగిచ్చి వచ్చాడు. మోక్ష కూడా ఆ వేడిలో వుండి మొండిపట్టుగా భీష్మిం-చుక్కూర్చుంది. "భర్త వచ్చి తన కాళ్లు పట్టుకోవాలనుకుంది" క్రమంగా కాలం దొర్లుంతూ వచ్చింది.

పాపాయి చిట్టి-పొట్టి మాటలు మోక్షలో చలనం రేపాయి. ఆమె అంతరంలోని మిడిసిపాటుని, మొండిపట్టుని, పెంకితనాన్ని..., అంతా కడిగిపారేసాయి. మాతృత్వంతో ఆమె మనసు నిండుకుండలా ప్రేమతో పొంగిపొర్లుతోంది. కానీ.. ఇక్కడి వాళ్ల-అక్కడి వాళ్ల ఉద్దేశ్యమొక్కటే "డైవర్స్ ఇప్పించాలని". యేడాది వరకు రెండిళ్లలో ఇసుకే ఉడికింది. అనిల్ అన్నయ్యకి అస్సలిష్టంలేదు "మోక్షని మళ్ళీ రాజీకుదిర్చి కాపురానికి పంపాలని" రోజులు గడుస్తున్నకొద్దీ అక్కడి వారి ఇక్కడివారి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మంటోంది. ఆ మంటల్లో ఓ పచ్చనిజంట బుగ్గి అవుతుందనే ఆలోచన అక్కడెవరికీ లేకపోవడం శోచనీయం!? గుళ్లో మోక్షని ప్రభాత్ ఒకటి రెండు సార్లు కలిసి క్షమాపణ కోరుకున్నాడు. మోక్ష సెల్లుకు ఫోను చేసి రహస్యంగా మాట్లాడుతున్నాడు. అనవసరంగా మాటా మాటా పెంచుకొని పచ్చనికాపురాన్ని కూల్చుతున్నారు ఇరువర్గాలవారు. తమ వాళ్లే తమకి శత్రువులుగా మారిన వైనమిది??

ఇలా లోకంలో ఎన్నో కాపురాలు కూలి పోవడానికి టెన్ పర్సెంట్

భార్యా-భర్తల తప్పు వుంటే నైంటీ పర్సెంట్ తప్పు వాళ్ల-వీళ్ల తరుపు వాళ్లదే వుంటుంది. మాటా-మాటా పెంచి సుదూరాలను క్రియేట్ చేస్తారు.

కాపురం చెయ్యవలసిన ఇద్దరు దంపతుల నుండి పెచ్చు అపరాధభావం ప్రస్ఫుటమవుతోంది. అటు ప్రభాత్ ఇటు మోక్ష కూడా "అనవసరంగా పంతానికి పోయి కాపురంలో కావలిసి చిచ్చు పెట్టుకున్నాం. దూరాలు పెంచుకుంటే అవి అనవసరంగా, అనంతంగా పెరిగిపోతూనే వుంటాయి. వాటిని సరిచేసుకునో అర్థం చేసుకొనో, రాజీపడో, సర్దుకునో తృంచుకుంటే ఏ కాపురాలూ కొల్లేరులై కోర్టుల గడప త్రొక్కవు. అనుకున్నారిద్దరూ విషణ్ణవదనాలతో భార్యా-భర్తల నడుమ వుండాల్సింది చక్కని సయోధ్య. ఒకర్నొకరు అర్థం చేస్కొని ప్రతీక్షణం ఇరువురూ సరిసమానంగా సర్దుకు పోతుండాలి. అప్పుడే దాంపత్యం పది కాలాలు పచ్చగా కొనసాగుతుంది. లోకంలో చాలా మంది త్రాగుబోతు, శాడిస్టు భర్తలున్నారు. అత్తింటి ఆరళ్లు, అరనపు వరకట్న వేధింపులతో ఇప్పటికెందరో అభాగినులు తనువులు చాలించారు. కానీ.. ప్రభాత్ ఆ శాడిస్టుల లిస్టులో లేడు. అతనిలో పురుషహంకారం ఏకోశానా లేదు అది మోక్షకీ సుస్పష్టంగా తెలుసు. ఏదో ఆవేశంలో ఎవ్వర్నీ ఏమీ అనలేక తన భార్య అనే హక్కుతో మోక్ష మీద చేయి చేసుకున్నాడు కానీ.. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందనుకోలేద -తను!?

అక్కడి వాళ్లూ-ఇక్కడివాళ్లూ కలిసి చిలికి-చిలికి గాలివానని చేసారు. వాళ్ల-వాళ్ల పంతాలు-పట్టింపులకి ఇక్కడ అమ్మాయికాపురం అగ్గిలో ఆజ్యమైపోతోంది.

కాపురం చెయ్యవలసిన ఇద్దరు దంపతుల నుండి పెచ్చు అపరాధభావం ప్రస్ఫుటమవుతోంది. అటు ప్రభాత్ ఇటు మోక్ష కూడా "అనవసరంగా పంతానికి పోయి కాపురంలో చిచ్చు పెట్టుకున్నాం. దూరాలు పెంచుకుంటే అవి అనవసరంగా, అనంతంగా పెరిగిపోతూనే వుంటాయి. వాటిని సరి చేసుకుని అర్థం చేసుకునే, రాజీపడో, సర్దుకునో తృంచుకుంటే ఏ కాపురాలూ కొల్లేరులై కోర్టుల గడప త్రొక్కవు. అనుకున్నారిద్దరూ

* * *

"నా కూతురి చేతిలో చదువుంది. క్రిందా- మీద పడిడిగ్రీ కానించిందంటే తన కాళ్లమీద తను నిలబడి తన కూతుర్ని పోషించుకోగలదు. అంతేగానీ.. పెద్దలంటే గౌరవం లేని ఆ శాడిస్టు దగ్గరికి అస్సలు వెళ్లదు." శ్రీరాములు వాదిస్తున్నాడు. పెద్దలంటే చిన్నవాళ్లకి గౌరవముండదాలి గానీ.. చిన్నవాళ్లంటే పెద్దవాళ్లకెందు కుండదు ఆ గౌరవం? నాన్న మాటలు మోక్షని కలిచివేస్తున్నాయి. అల్లుడంటే ఆయనకి అస్సలు పడట్లేదు. ఇంటిల్లిపాది ప్రభాత్ మీద నెగెటివ్‌గా కక్ష్య గట్టారు. అటు ప్రభాత్ ఇంట్లో వాళ్లకి మోక్ష కట్ట శతృవు అయింది. "ఇంటి పరువు మంటగలిపి పుట్టింటికి పారిపోయిందని" చాటింపేస్తున్నారు వాళ్లు. ఎంత చెడ్డవాడికైనా కొన్ని అవకాశాలిచ్చి చూడాలంటారు. కానీ.. ఇక్కడ ఆ అవకాశమే లేకుండా పోయింది?? మొండి వైఖరితో కఠినంగా వ్యవహరిస్తు-న్నారు. "తను లేకుండా క్షణం కూడా వుండలేకపోతున్నానని." ప్రభాత్ మోక్షకి ఫోను చేసి కుమిలి-కుమిలి ఏడ్చేసాడు. ఇద్దరి మధ్యా అపార్థాలు తొలిగిపోయాయి. కలిసి బ్రతకడానికి ఇరువురూ సన్నద్ధమైవున్నారు గానీ..ఈ పెద్దవాళ్ల పెద్దరికం పెట్టని గోడలా వారి మధ్యలో నిలుచుంది!?? మోక్ష సెల్లుని తనిఖీ చేసి అనిల్ మిక్కిలి కోపోద్రిక్తుడై తన ఫ్రెండు సందీప్ రెడ్డికి చెప్పి అతనిచేత గట్టిగా వార్నింగిచ్చాడు. అతనో పెద్ద పొలిటీషన్ లీడర్ కొడుకు. ప్రభాత్‌కిప్పుడు ప్రాణభయం కూడా పట్టుకుంది. "తొందరగా మావాడికి విడాకులిస్తే వేరే పెళ్లి చేసేస్తాం" అని ప్రభాత్ అక్కాచెల్లెళ్లు కోర్టు నుండి నోటీసులు కూడా పంపారు. కానీ.. మోక్ష అందుకు పూర్తిగా నిరాకరిస్తోంది. లోలోన రగిలిపోతోంది. కలకాలం కలిసి జీవించాలనుకున్న తాము ఇలా అర్ధాంతరంగా విడిపోవడం సుతారమూ ఇష్టం లేదు తనకి. ఓ చిన్న పొరపాటుకి జీవితాన్ని ఫణంగా పెట్టాలనుకోవడం నిజంగా మూర్ఖత్వమే అవుతోంది. ఓ రోజు మోక్ష శివాలెత్తిన కనకదుర్గే అయింది. "మీరు నాకు ఏ లోటు లేకుండా చూసినా నాకో లోటు తప్పక గుర్తొస్తుంది. ఆ లోటుని నా భర్త తప్ప మరెవరూ పూడ్చలేరు. నా కూతురికి తల్లి-దండ్రులిద్దరి ప్రేమా కావాలి. నేను ఆయన దగ్గరికే వెళ్లి-పోతాను." నిగ్గు తీసింది మోక్ష.

"ఇరవైయేళ్ల మా బంధంకన్నా నిన్నా- మొన్నా వచ్చినవాడే నీకు ఎక్కువయ్యాడా? వాడు లేకుండ నువ్వు భేషుగ్గా బ్రతగ్గలవు. నాలాగా నువ్వూ బ్రహ్మసమాజంలో చేరి ఆ భగవంతుడ్ని స్తుతించు. ఈ పెళ్లి ఓ పీడకల అని మర్చిపో. ముక్తి మార్గంలో నడిస్తే జన్మైనా మోక్షమౌతుంది." అనిల్ ముక్తాయింపుకి మోక్షకి మండిపోయింది. అర్థం-చేసుకునే మనసులేని చోట యాభైఏళ్ల బంధాలు కూడా తెగిపోవచ్చు. "చక్కగా వున్న సంసారాన్ని గంగలో వదిలి నేను బైరాగినవలేను. నా సంసారాన్ని నేను చక్కదిద్దుకుంటాను. మీరెవ్వరూ నాకు సపోర్ట్ చేయకపోయినా పర్వా లేదు గానీ.. దయచేసి మా కాపురంలో నిప్పులు పోయకండి ప్లీజ్.." అంటూ విస-విసా తన గదిలోకి వెళ్లిపోయింది. "నాన్నా.. మనం మోక్షని వాడి దగ్గరికి పంపితే అది మనకి దక్కదు. మా ఫ్రెండు వాళ్ల చెల్లెల్ని కట్టుకున్నవాడే పొట్టన పెట్టుకున్నాడు. వాడి చెల్లెలిలా నా చెల్లెలు అస్సలవకూడదు. మా ఫ్రెండు వాళ్లకి చెప్పాను వాడి కాళ్ళూ-చేతులు నరి-కెయ్యమని అప్పటిగాని వాడి పీడా విరగడవ్వదు. రౌడీలను కూడా మాట్లాడి-వుంచాను." అంటున్న అనిల్ మాటలు మోక్ష చెవిలో పడ్డాయి.

తన మీద అతి ప్రేమతో ప్రభాత్‌ని బలిపీఠమెక్కించడం మోక్షకి అస్సలిష్టం లేదు. "యావత్ దుష్టపిశాచాలన్నీ వీళ్ల బుర్రల్లో తిష్ట వేసినట్టున్నాయి. వీళ్లు ఎంతకైనా తెగించొచ్చు." అనుకుంది

మోక్ష. ప్రేమ అనేది పక్షపాతంగా, ఏదో ఆశించినట్టు, స్వార్థంగా, అవినీతిగా అసలూ వుండకూడదు. ఆ రాత్రంతా మోక్ష కంటి మీద కునుకు లేకుండా తీవ్రంగా ఆలోచించింది.

* * *

ఉదయాన్నే మోక్ష తన గదిలో లేదు. పాపకూడా! తన బట్టలన్నీ సూటుకేసులో సర్దుకొని ఎక్కడికో వెళ్లిపోయింది!! డ్రెస్సింగ్ టేబిల్ మీద ఓ ఉత్తరం వుంది. అనిల్ వెంటనే అది అందుకొని చదువుతున్నాడు- "మేము పొరపాటుగా చేసిన చిన్న తప్పు మీ వల్ల ఇంతపెద్ద రాచపుండు అవుతుందనుకోలేదు. మా తప్పుని మేమే సరిదిద్దుకొని రాజీపడాలనుకుంటున్నాం ఎందుకంటే మా పాప భవిష్యత్తు మాకెంతో ముఖ్యం. నేనంటే మీకు ఎంతో ప్రేమ కానీ.. మీ అతి ప్రేమతో నేను నా సర్వస్వాన్ని కోల్పోదల్చుకోలేదు. మీ కెవ్వరికీ అందనంత దూరంగా నేను- ఆయనతో కలిసి వెళ్లిపోతున్నాను. ఇప్పటికైనా మమ్మల్ని అర్థం చేస్కోని మమ్మల్ని మన్నించి 'దీర్ఘ సుమంగళీభవ' అని దీవించమనవి. ఇట్లు మీ మోక్ష" అది చదివాక అనిల్, శ్రీరాములుకి బాధ ఆగలేదు. అయినా ప్రభాత్- మీద పళ్లు నూరుతున్నాడు . "చివరికి వాడే గెలిచాడని" నెగెటివ్‌గా థింక్ చేస్తున్నారు. మనిషిలో పాజిటివ్ థింకింగ్ లేనంత వరకు ఇలాంటి ఈ దురుగాలులు సర్వసాధారణమే అవుతాయి! ప్రభాత్ ఇంట్లోనూ ఇదే- వరస. అటు మోక్ష మీద -ఇటు ప్రభాత్ మీద మిస్సింగ్ కేసు పెట్టారు.

* * *

ముంబాయి వర్లీ ప్రాంతం:- అక్కడో ఫ్లాట్‌లో దిగారు మోక్ష-ప్రభాత్‌లు పాపతో సహా. అక్కడ ఎన్.డి.టి.విలో ప్రభాత్ ఉద్యోగం సంపాధించుకున్నాడు. ప్రభాత్ చక్కగా జాబ్ చేస్కోని ఇంటికొచ్చి భార్యా-పిల్లలతో హాయిగా కాపురం చేస్కుంటున్నాడు. ఇప్పుడు వాళ్లు ఓ తప్పు చేసి అనుభవంతో కట్టు గట్టి మళ్లీ ఎలాంటి తప్పులు చేయ- కుండా సర్దుకుపోతూ సంసార మీదాలను- కుంటున్నారు. ఆరోజు ప్రభాత్-మోక్ష ప్రక్కన చేరుతూ నిద్రపోతున్న స్నిగ్ధ నుదురు నిమురుతూ

"అమ్మో.. మనవాళ్లు మన క్షేమం కోరేవాళ్లా-క్షామం కోరేవాళ్లా?? వాళ్ల పంతాలకి అనవసరంగా మనం బలిఅయిపోతున్నాం. మనతో మన పాపకూడానా. కలిసుండటం కోసం ప్రేమ జంటలు లేచిపోవడం చూసాం కానీ.. మనలా పెళ్లి జంట లేచిపోవడం బహుషా చరిత్రలో ఇదే ఫస్ట్ అనుకుంటా!"

ముంబాయి వర్లీ ప్రాంతం:- అక్కడో ఫ్లాట్‌లో దిగారు మోక్ష-ప్రభాత్‌లు పాపతో సహా. అక్కడ ఎన్.డి.టి.విలో ప్రభాత్ ఉద్యోగం సంపాధించుకున్నాడు. ప్రభాత్ చక్కగా జాబ్ చేస్కోని ఇంటికొచ్చి భార్యా-పిల్లలతో హాయిగా కాపురం చేస్కుంటున్నాడు. ఇప్పుడు వాళ్లు ఓ తప్పు చేసి అనుభవంతో కట్టుగట్టి మళ్లీ ఎలాంటి తప్పులు చేయకుండా సర్దుకుపోతూ సంసారమీదాలనుకుంటున్నారు. ఆరోజు ప్రభాత్-మోక్ష ప్రక్కన చేరుతూ నిద్రపోతున్న స్నిగ్ధ నుదురు నిమురుతూ....

నర్మగర్భంగా అన్నాడు ప్రభాత్. "ఏం చేస్తాం పూర్తిగా చిలుము పట్టిన వాళ్ల బుర్రల్ని సరిచేయడం ఆ బ్రహ్మతరం కూడా కాదేమో. చివరగా మనం తీసుకున్న ఈ నిర్ణయం మన జీవితానికి గట్టి పునాది అవుతుంది. లేదంటేనా???? వాళ్లు మారేంత వరకు మనం వాళ్లతో ఎలాంటి కనెక్షన్స్ పెట్టుకోకూడదని." ఇద్దరూ తమసిమ్ కార్డులు తీసిపారేసారు. జీరగా వస్తున్న మోక్ష మాటలను అడ్డుకుంటూ ఆమె అధరాలను తన అధరాలతో గట్టిగా బంధించాడు ప్రభాత్.

## సైన్స్ సమాచారం

స్త్రీ గర్భవతిగా ఉన్నప్పుడు ఆమె కనక మద్యంతాగుతుంటే, పిల్లకి ఆ మద్యం రుచి తెలుస్తుందిట. ఆల్కహాల్ చేదుగా తీపిగా కలగలసి ఉంటుంది. న్యూయార్క్‌కి చెందిన ఒక యూనివర్సిటీ గర్భంతో ఉన్న ఎలుకలకి మద్యం ఇచ్చి ప్రయోగాలు చేసింది. పుట్టిన ఎలుక పిల్లలకి ఆల్కహాల్, తీయనినీరు, చేదు నీరు ఇస్తే మద్యాన్ని ఆ పిల్లలు తెగ జుర్రేశాయట. చేదునీ రుకూడా లాగించాయట. వాటికి మద్యం వాసనకూడా మహాఇష్టమైందట. పుట్టిన ఎలుక పిల్లలకి చాలా కాలం దాకా ఆల్కహాల్ వాసన చూపించకపోతే వాటికి, మద్యం రుచి వాసనని పూర్తిగా మర్చిపోతాయట అవి.





## ఆస్టియోపోరోసిస్

30 దాటిన స్త్రీలలో ఆస్టియోపోరోసిస్ వ్యాధి ఎక్కువగా వస్తోంది. ఇది ఎముకలకు సంబంధించిన వ్యాధి. ఎముకలు చాలా స్లోగా విరిగిపోతాయి. ఈ వ్యాధిని సైలెంట్ కిల్లర్ అనికూడా అంటారు. మోకాళ్లనొప్పులు, జాయింట్ పేన్స్ సర్వసాధారణం. పురుషుల్లోకన్నా స్త్రీలలో థైరాయిడ్ ప్రాబ్లం ఎనిమిదిరెట్లు ఎక్కువ. ఇక స్త్రీలు బహిష్టు క్రమంలో ఎగుడు దిగుడులుంటాయి. మెనోపాజ్ కూడా 40 ఏళ్లకి ముందే వచ్చే ఛాన్సుంది.